ఆంధ్రజ్యోతి

# ప్రతిభావంతులకు జైన్ యూనివర్శిటీ స్కాలర్‌షిప్




స్కాలర్‌షిప్పులు పొందిన విద్యార్థులు

**శివాజీనగర్:** 169 మంది ప్రతిభావంత విద్యార్థులకు జైన్ విశ్వ విద్యాలయం 2015-16 వార్షిక సంవత్సరానికి గాను స్కాలర్‌షిప్పులు ప్రకటించింది. నగరంలో జరిగిన స్కాలర్‌షిప్పుల కార్యక్రమానికి వైస్‌చాన్స్‌లర్ డా.ఎన్.సౌందర్‌రాజన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన అనుభవాలను వెల్లడిస్తూ తాను చదువుకుంటున్న సమయంలో విద్యాభ్యాసంకోసం తల్లిదండ్రులనుంచి ఒక్కపైసా కూడా తీసుకునేవాడిని కాదని, స్కాలర్‌షిప్పుల ద్వారానే తన చదువును పూర్తి చేశానన్నారు. 169 మంది విద్యార్థులకు రూ.50లక్షలను స్కాలర్‌షిప్పుల రూపంలో చెల్లించినట్లు తెలిపారు. డీమ్డ్ యూనివర్శిటీ హోదా పొందాక ఇంతవరకు రూ.4.5 కోట్లను స్కాలర్‌షిప్పులుగా అందచేశామన్నారు. బాగా చదువుకునే విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించడమే స్కాలర్‌షిప్పుల ప్రధాన ఉద్దేశ్యమన్నారు.